# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంపుటి : 2 సంచిక : 225 శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...


సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

## కరెంట్ కట్ చేస్తే.. సస్పెండ్

### ఆ శాఖ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది

- కావాలనే కరెంట్ కట్ చేస్తున్నారని మాకు సమాచారం ఉంది
- విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం
- ఉద్దేశపూర్వకంగా కోత విధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై కొందరు దుష్ప్రచారం
- కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

హైదరాబాద్

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరపున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. -మిగతా3లో

## మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు సాధ్యం కాదు



- జాతీయ పండుగ విధానం ఎక్కడా లేదని వెల్లడి
- మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తాం
- మేడారం జాతరకు వచ్చిన కిషన్ రెడ్డి
- సమ్మక్క-సారలమ్మల దర్శనం
- నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పణ

ములుగు:

మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మేడారం జాతరకు విచ్చేశారు. ఇక్కడ కొలువు దీరిన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్నారు. వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. కాగా, మేడారం జాతరను జాతీయ -మిగతా3లో

## గేమ్ ఛేంజర్‌గా ట్రిపుల్ ఆర్



- బైపాస్ నిర్మాణం వల్ల నల్గొండ పట్టణం అద్భుతంగా అభివృద్ధిని సాధిస్తుంది
- ఆనాడు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ గా ఔటర్ రింగ్ రోడ్డును తీసుకువచ్చారు
- దాంతో హైదారాబాద్‌లో ఎయిర్ పోర్ట్, సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీ, ఫార్మా ఇండస్ట్రీలు అభివృద్ధి చెందాయి
- తాము రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించి హైదరాబాద్‌కు సూపర్ గేమ్ ఛేంజర్‌గా మారుస్తున్నాం
- తెలంగాణ ప్రగతిని మార్చే ఈ 16 జాతీయ రహదారుల గురించి చర్చించి రాష్ట్ర అవసరాలను వివరించాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్

నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.700 కోట్ల రూపాయలు మంజూరీ చేసిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బైపాస్ నిర్మాణం వల్ల నల్గొండ పట్టణం అద్భుతంగా అభివృద్ధిని సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజలకు ప్రమాదాలు, ట్రాఫిక్ వంటి ఇబ్బందులు తొలిగిపోతాయని మంత్రి తెలియజేశారు. బంజరాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. నిన్నటి ఢిల్లీ పర్యటన వివరాలను తెలియజేశారు. ఆనాడు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్‌గా -మిగతా3లో



## భక్తుల జన ప్రవాహం

- కొలువు దీరిన సమ్మక్క, సారమ్మ
- రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర
- తెల్లవారుజాము నుంచే పోటెత్తిన్న భక్తజనం
- కన్నెపల్లిలో మంగళహారతులు పట్టిన ఆడబిడ్డలు
- మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం

## 'కేజ్రీ'వాల్‌ను వదలని ఈడీ..

లిక్కర్ కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు తాజాగా ఈడీ ఏడోసారి నోటీసులు జారీ



## రైతు సంక్షేమమే లక్ష్యం

- రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- చెరకు కొనుగోలు ధరల పెంపుదలతో కోట్లాది మంది చెరకు రైతులకు ప్రయోజనం చేకూరుతుంది
- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రస్తుత సీజన్ 2023-24లో చెరకు ఎఫ్ఆర్‌పి కంటే ఇది 8 శాతం ఎక్కువ

## భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలి

- మేడారం జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్
- ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మేడారం జాతర
- తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలుగా సమ్మక్క, సారలమ్మలను పేర్కొన్న కేసీఆర్

హైదరాబాద్

సుప్రసిద్ధ మేడారం జాతర కోలాహలంగా సాగుతోంది. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే ఈ మహాజాతరకు భక్తులు దేశంలోని అనేక ప్రాంతాలనుంచి తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, సబ్బండ వర్గాలకు ఇలవేల్పులుగా సమ్మక్క-సారలమ్మ పూజలు అందుకుంటున్నారని కొనియాడారు. -మిగతా3లో



# లోక్‌సభ ఎన్నికల్లో పోటీ యువరాజ్ సింగ్?





టీమిండియా మాజీ క్రికెటర్, సిక్సర్ల వీరుడు యువరాజ్ సింగ్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేయనున్నాడని భారీ ఎత్తున ప్రచారం జరుగుతుంది. యువీ పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తాడని సోషల్‌మీడియా కోడై కూస్తుంది. తాజాగా యువీ.. తల్లి షబ్నమ్‌తో కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలవడంతో ఈ ప్రచారం నిజమేనని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై యువీ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం గురుదాస్‌పూర్ ఎంపీగా సినీ నటుడు సన్నీ డియోల్ ఉన్నాడు.

ఇతను 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందాడు. ఈ నియోజకవర్గం నుంచి గతంలో మరో సినీ నటుడు కూడా ఎంపీగా గెలిచాడు. మునుపటి తరం బాలీవుడ్ నటుడు వినోద్ ఖన్నా ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా పలుమార్లు గెలిచాడు. 1998, 1999, 2004, 2014లో వినోద్ ఖన్నా గురుదాస్‌పూర్ ఎంపీగా గెలిచాడు. ఈ నియోజకవర్గం భారత్-పాకి?స్తాన్ బోర్డర్‌ను ఆనుకుని ఉంటుంది.

కాగా, భారత క్రికెటర్లు రాజకీయాల్లో రావడం కొత్తేమీ కాదు. గతంలో చాలామంది లోక్‌సభకు పోటీ చేసి గెలిచారు. కొందరు రాజ్యసభకు ఎన్నికయ్యారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ గతంలో రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించగా.. ప్రస్తుతం టర్బనేటర్ హర్భజన్ సింగ్ రాజ్యసభ ఎంపీగా (ఆమ్ ఆద్మీ పార్టీ) కొనసాగుతున్నాడు.

లోక్‌సభ విషయానికొస్తే.. టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ ప్రస్తుతం న్యూఢిల్లీ నుంచి లోక్‌సభకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఇతను 2019లో బీజేపీ అభ్యర్థిగా గెలుపొందాడు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తాడని ప్రచారం? జరుగుతున్న యువరాజ్ సింగ్.. ప్రస్తుత ఎంపీలు గంభీర్, హర్భజన్ సింగ్ సమకాలీకులే కావడం విశేషం.

## 8 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి యూపీఐ, ఆధార్ కీలకం.. ఎలాగో తెలుసా..




యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ), ఆధార్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐలు) వల్ల 2030 నాటికి ఇండియా ఆర్థిక వ్యవస్థ 8 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడంలో కీలకంగా పనిచేయనున్నాయని నివేదికలు చెబుతున్నాయి. యూపీఐ, డీపీఐల ద్వారానే ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఎకానమీ లక్ష్యాన్ని సాధించగలదని నాస్కామ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక తెలియజేస్తుంది. గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ ఆర్థర్ డి.లిటిల్‌తో కలిసి నాస్కామ్ ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. ఈ నివేదికలోని వివరాల ప్రకారం.. డీపీఐలు భారతదేశ జనాభాలో 97 శాతం మందిపై ప్రభావం చూపుతున్నాయి. మెచ్యూర్డ్ డీపీఐల వల్ల 31.8 బిలియన్ డాలర్ల సంపద సృష్టి జరిగింది. ఇది 2022లో భారతదేశ జీడీపీలో 0.9 శాతానికి సమానం. డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్‌ఫర్ విధానంలో ఆధార్‌ను పరిచయం చేయడం ద్వారా దాదాపు 15.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక ప్రయోజనాలు దక్కాయి. యూపీఐ వల్ల నగదు లావాదేవీలు, పేపర్? వాడకం తగ్గింది. దాంతో కాలుష్యమూ తగ్గినట్లు నివేదికలో తేలింది. పేపర్‌వాడకం తగ్గడం వల్ల లాజిస్టిక్స్, రవాణా రంగంలో 2022లో 3.2 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గాయి.

# ‘ఆప్’తో కాంగ్రెస్ పొత్తు ఖరారు

లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సంబంధించి అన్ని పార్టీల్లోనూ ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తాజాగా సమాజ్‌వాదీ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీలతో పొత్తు కుదుర్చుకుని ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్‌కు పొత్తు కుదిరాక ఇరు పార్టీల మధ్య సీట్ల పంపకం ఖరారైంది. తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీతో కూడా కాంగ్రెస్‌కు పొత్తు కుదిరిన నేపథ్యంలో ఈ రెండు పార్టీల మధ్య కూడా సీట్ల పంపకం ఖరారైనట్లు తెలుస్తోంది. ఢిల్లీ, గుజరాత్, అసోం, హర్యానాలలోని లోక్‌సభ స్థానాల టిక్కెట్ల కేటాయింపుపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లు సమాచారం. దీని ప్రకారం ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ నాలుగు స్థానాల్లో, కాంగ్రెస్ మూడు స్థానాల్లో పోటీ చేయనుంది. గుజరాత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్ రెండు సీట్లు ఇవ్వగా, హర్యానా, అసోంలో ఒక్కో సీటు కేటాయించేందుకు ఒప్పందం కుదిరింది. సీట్ల పంపకానికి సంబంధించి కాంగ్రెస్‌తో చర్చలు చివరి దశలో ఉన్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇటీవలే ప్రకటించారు. కాగా పంజాబ్‌లో పోటీకి సంబంధించి ఈ రెండు పార్టీల మధ్య ఇంకా ఒక నిర్ణయం కుదరలేదని తెలుస్తోంది. ఇక్కడ రెండు పార్టీలు ఒంటరిగానే పోటీ చేస్తాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# ఆ రాష్ట్రంలో వందేళ్లు దాటిన ఓటర్లు.. వేలల్లో!



బీహార్‌లో లోక్‌సభ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమైందని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికల సన్నాహాల పరిశీలనకు బీహార్‌కు వచ్చిన ఎన్నికల సంఘానికి చెందిన అధికారుల బృందం ఇక్కడి ఏర్పాట్లను సమీక్షించింది. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారులు సమావేశమయ్యారు. బీహార్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7.64 కోట్లని ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా ఈసారి 9.26 లక్షల మంది ఓటర్లు ఓటు వేయనున్నారని వెల్లడించారు. బీహార్‌లో 100 ఏళ్లు పైబడిన ఓటర్ల సంఖ్య 21 వేలకు పైగా ఉందని రాజీవ్ కుమార్ తెలిపారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా చూసేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నిస్తోందన్నారు. ఈసారి అభ్యర్థులకు ప్రచారానికి ఐదు వాహనాలకు బదులు 14 వాహనాల వినియోగానికి అనుమతిస్తున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. దేశంలో 18వ లోక్‌సభకు ఎంపీలను ఎన్నుకునేందుకు మరికొద్ది వారాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించింది.

# భక్తుల జన ప్రవాహం



**వరంగల్ :** రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర ఈ ఏడాది వైభవంగా జరుగుతోంది. జాతరలో మొదటిరోజైన బుధవారం సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. ఇక సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంతా కళ్లు చేసుకుని ఎదురుచూస్తోంది. తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి 12.12 గంటలకు గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్క-సారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ ఆడబిడ్డకు మంగళహారతులు పట్టారు. అక్కడి నుంచి జంపన్న వాగు చేరుకున్నారు... వాగుపై వంతెన ఉన్నా వారి సంప్రదాయం ప్రకారం వాగులోంచే సారలమ్మను తీసుకురావడం ఆనవాయితీ. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మకు మేడారంలో పగిడిద్దరాజు, గోవిందరాజుల వడ్డెలు ఘనస్వాగతం పలికారు. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం పోటెత్తారు. శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సారలమ్మకు నీరాజనం పలికారు. సారలమ్మ మేడారం గుడిలోకి చేరగానే ఆదివాసీ సంప్రదాయ విన్యాసాలతో డోలి మోతలు, కొమ్ము బూరల నాదాలతో దద్దరిల్లాయి. పూజలు నిర్వహించిన అనంతరం సారక్కను మేడారం గద్దెపై ప్రతిష్ఠించారు. మహాజారతలో రెండోరోజు ఫిబ్రవరి 22న సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వచ్చింది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించు కోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. జాతర సందర్భంగా ఆర్టీసీ బస్సులు అమ్మవార్ల గద్దెలకు అతి సమీపంలోకి వెళ్తాయని, భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా వనదేవతలను దర్శించుకోవాలని టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు. అధికారులంతా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు దగ్గరుండి పరిశీలిస్తున్నారు. మరోవైపు మేడారం మహాజాతరపై ప్రధాని నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా తెలుగులో ట్వీట్ చేశారు. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటైన, మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే చైతన్యవంతమైన వ్యక్తీకరణ అయిన ఈ జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు అంటూ పోస్ట్ చేశారు.

## ఎక్స్ (ట్విట్టర్)కు చెందిన కొన్ని అకౌంట్లను నిలిపివేత

### భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ.. ఎలన్ మస్క్‌కు చెందిన సంస్థ వెల్లడి

**న్యూఢిల్లీ :** సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)కు చెందిన కొన్ని అకౌంట్లను నిలిపివేయాలని కోరుతూ భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రత్యేకమైన అకౌంట్ల నుంచి జరిగే పోస్టులను కూడా ఆపేయాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నట్లు ఎలన్ మస్క్‌కు చెందిన సంస్థ వెల్లడించింది. ఎలన్ మస్క్సంస్థ చేసిన ఆరోపణలపై భారత ప్రభుత్వం ఇంకా స్పందించలేదు.ఎక్స్‌కు చెందిన గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ అకౌంట్‌లో ఈ పోస్టు చేశారు. భారత ప్రభుత్వ ఆదేశాలను మస్క్ కంపెనీ తప్పుపట్టింది. ఆ చర్యలతో ఏకీభవించడం లేదని ఆ కంపెనీ తెలిపింది. భావ స్వేచ్ఛ పేరుతో పోస్టులను విత్‌హెల్డ్‌లో పెట్టడం సరికాదు అని ఎక్స్‌లో ప్రకటన చేశారు. అయినా కానీ భారత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోనున్నట్లు ఆ ట్వీట్‌లో చెప్పారు.సర్కారు ఆదేశాల ప్రకారం కేవలం ఇండియాలో మాత్రమే కొన్ని అకౌంట్లు, పోస్టులను హోల్డ్‌లో పెట్టనున్నట్లు ఎక్స్ వెల్లడించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నా.. ఆయా పోస్టులకు భావ స్వేచ్ఛ వర్తిస్తుందని ఆ కంపెనీ తెలిపింది.ప్రభుత్వ ఆదేశాలను ఛాలెంజ్ చేస్తూ దాఖలైన పిటీషన్ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నట్లు ఎక్స్ చెప్పింది. తమ పాలసీ ప్రకారం నిషేధిత యూజర్లకు నోటీసులు ఇచ్చినట్లు కూడా ఎక్స్ వెల్లడించింది. న్యాయపరమైన అవరోధాలు ఉన్న కారణంగా.. ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను పబ్లిష్ చేయడం లేదని ఎక్స్ తెలిపింది. కానీ పారదర్శకత ఉండాలంటే ఆ అంశాలను పబ్లిక్ చేయాల్సి ఉంటుందని, సమాచారాన్ని ఇవ్వకపోవడం బాధ్యతారాహిత్యం అవుతుందని, న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఎక్స్ తన ప్రకటనలో తెలిపింది.

## చైనాలో వంతెనను ఢీ కొట్టిన భారీ షిప్.. రెండు ముక్కలైన బ్రిడ్జి



దక్షిణ చైనాలో వంతెనను భారీ కార్గో షిప్ ఢీకొట్టడంతో ఇద్దరు మరణించగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. గ్వాంగ్జూ నగరంలోని పెరల్ నదిపై ఈ ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఈ షిప్ ఫోష్‌మన్ నుంచి గ్వాంగ్జూ వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో మార్గ మధ్యలో ఉన్న లిజింగ్షా వంతెనను బలంగా ఢీకొట్టింది. తాకిడికి వంతెన రెండు ముక్కలుగా వీడిపోయింది. నౌక్ బ్రిడ్జి మధ్యే చిక్కుకుపోయింది ఈ ఘటనలో ఒక బస్సుతో సహా ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. నదిలో పడిపోయిన బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ నౌకలో ఎటువంటి సరుకు లేదని స్థానిక మీడియా పేర్కొంది. ప్రమాదానికి కారణమైన షిప్ కెప్టెన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్వాంగ్జూ నగరం నుంచి ఆరుగురు డైవర్లతో అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

## రైతు సంక్షేమమే లక్ష్యం



దేశంలోని రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చెరకు కొనుగోలు ధరల పెంపుదలకు కేంద్ర మంత్రివర్గం నుంచి ఆమోదం లభించిన నేపథ్యంలో మోదీ ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఈ పెంపుదలతో కోట్లాది మంది చెరకు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. చక్కెర సీజన్ 2024-25 (అక్టోబర్-సెప్టెంబర్) కోసం చక్కెర మిల్లులు చెల్లించాల్సిన చెరకు ‘న్యాయమైన, లాభదాయక ధర’ (ఈఆర్‌పీ)కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో చెరకు ఎఫ్‌ఆర్‌పి క్వింటాల్‌కు రూ. 340 ప్రాథమిక రికవరీ రేటు 10.25 శాతంగా నిర్ణయించారు. 10.25% కంటే ఎక్కువ రికవరీలో ప్రతి 0.1% పెరుగుదలకు, క్వింటాల్‌కు రూ. 3.32 ప్రీమియం అందించనున్నారు. ఇదేకాకుండా 9.5 శాతం లేదా అంతకంటే తక్కువ రికవరీ కలిగిన చక్కెర మిల్లులకు ఎఫ్‌ఆర్‌పి క్వింటాల్‌కు రూ.315.10గా నిర్ణయించారు. కొత్త రేట్లు 2024, అక్టోబర్ 1 నుండి వర్తించనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ కొత్త రేట్లకు ఆమోదముద్ర వేసింది. ప్రస్తుత సీజన్ 2023-24లో చెరకు ఎఫ్‌ఆర్‌పి కంటే ఇది 8 శాతం ఎక్కువ అని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో ఐదు కోట్ల మందికి పైగా చెరకు రైతులకు లబ్ధి చేకూరనుంది.

## ‘కేజ్రీ’వాల్‌ను వదలని ఈడీ..




ఢిల్లీ: లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వదలడం లేదు. లిక్కర్ కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు తాజాగా ఈడీ ఏడోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 26న విచారణకు రావాలని తాజా సమన్లలో పేర్కొంది. వివరాల ప్రకారం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ఈడీ.. మరోసారి కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఈనెల 26వ తేదీన విచారణకు హాజరు కావాలని సూచించింది. కాగా, ఈ కేసులో ఈడీ నుంచి కేజ్రీవాల్‌కు సమన్లు జారీకావటం ఇది ఏడోసారి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు ఇప్పటికే ఆరు సార్లు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఆయన ఒక్కసారి కూడా ఈడీ విచారణకు హాజరు కాలేదు. దీంతో, తాజాగా మరోసారి ఈడీ సమన్లు పంపింది. ఫిబ్రవరి 26వ తేదీన ఏజెన్సీ కార్యాలయంలో విచారణకు ప్రత్యక్షంగా హాజరుకావాలని సమన్లలో ఈడీ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈడీ నోటీసులకు కేజ్రీవాల్ ఈసారైనా స్పందిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక, గతంలో నవంబర్ 2న, డిసెంబర్ 21న, ఆ తర్వాత జనవరి 3న కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత జనవరి 13వ తేదీన కూడా నాలుగోసారి విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపింది. కానీ, నాలుగు సార్లూ ఈడీ నోటీసుల్ని కేజ్రీవాల్ పట్టించుకోలేదు. దీంతో జనవరి 31, ఫిబ్రవరి 14వ తేదీన కూడా ఈడీ నోటీసులు పంపించినా కేజ్రీవాల్ హాజరు కాలేదు.

# కరెంట్ కట్ చేస్తే.. సస్పెండ్

-మొదటి పేజి తరువాయి

అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు.



**ఆ శాఖ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది**

కరెంట్ కొరత లేకున్నా సరఫరాను ఎందుకు తీసేస్తున్నారని ప్రశ్నించారు. ఇకమీదట కరెంట్ సరఫరా ఆపితే సస్పెండ్ చేస్తామని సీఎం హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే అధికారుల కుట్రలను సహించేది లేదని మందలించారు. రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్పిస్తే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం వార్నింగ్ ఇచ్చారు.

ఇప్పుడున్న అవసరాలకు సరిపడినంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని అన్నారు. ప్రభుత్వం తరఫున ఎక్కడ విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో కరెంట్ సరఫరా పెరిగిందని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి ఆ శాఖ అధికారులను హెచ్చరించారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలన్న ఉద్దేశంతో కావాలనే విద్యుత్ కోతలు పెడుతున్నారన్న సమాచారం తమకు ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించే ఆ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సాంకేతిక లోపాలు, ప్రకృతిపరమైన కారణాలు మినహాయించి... ఎక్కడైనా సరైన కారణం లేకుండానే విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు బాధ్యులైన అధికారులు, సిబ్బంది చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఎక్కడా కోతలు విధించడంలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మునుపటితో పోల్చితే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పెరిగిందని చెప్పారు. అయినప్పటికీ విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని అన్నారు.

ఏదైనా మరమ్మతుల నిమిత్తం విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే, ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో ముందుగానే సమాచారం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. ఏ ప్రాంతంలోనైనా ఐదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే, అందుకు గల కారణాలను సమీక్షించుకోవాలని పేర్కొన్నారు.

గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. అలా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ పీక్ సీజన్కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

# గేమ్ ఛేంజర్‌గా ట్రిపుల్ రోడ్

-మొదటి పేజి తరువాయి

ఔటర్ రింగ్ రోడ్డును తీసుకువచ్చారని.. దాంతో హైదరాబాద్ లో ఎయిర్ పోర్ట్, సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీ, ఫార్మా ఇండస్ట్రీలు అభివృద్ధి చెందాయని.. తాము రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించి హైదరాబాద్ కు సూపర్ గేమ్ ఛేంజర్ గా మారుస్తున్నామని వివరించారు.నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలసి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారుల గురించి ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసి విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేశారు. అడిగిన 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలనే వినతిపై నితిన్ గడ్కరి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రగతిని మార్చే ఈ 16 జాతీయ రహదారుల గురించి దాదాపు గంటన్నరపాటు చర్చించి రాష్ట్ర అవసరాలను వివరించామని తెలిపారు. అందుకు వారు స్పందించి తక్షణం అనుమతులు మంజూరీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇవే కాకుండా సిఆర్ఐఎఫ్ కింద మరో రూ.855 కోట్ల రూపాయలను మంజూరీ అయ్యేలా ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.దేశంలో లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికి కేసిఆర్ ప్రభుత్వం కేంద్రంతో పేచీలు పెట్టుకొని జాతీయ రహదారులు రాకుండా చేసిందని.. కానీ నిన్న నితిన్ గడ్కరీతో మాట్లాడినప్పుడు వారు చాలా సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. తాను ప్రతిపక్ష ఎంపీగా ఉన్నప్పటికి




ఆనాడు గడ్కరీ ఎల్బీనగర్-మల్కాపూర్ కు రహదారికి ఆరు వందల కోట్లు, గౌరెల్లి భద్రచాలానికి మూడు వందల కోట్లు మంజూరీ చేశారని. ప్రజల అవసరాల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రతిపక్షం, అధికారపక్షం అనేతేడా లేకుండా ఫలితం వస్తుందని ఆయన చెప్పారు. ఇప్పుడు ఆ పనులు నడుస్తున్నయని వివరించారు. ఈ 16 రహదారులను వెంటనే మంజూరీ చేస్తామని తెలిపినట్లు మంత్రి వివరించారు.ఇక దశాబ్దాలు గడిచినప్పటికి ఏ ముఖ్యమంత్రి మూసీ నది కాలుష్యాన్ని పట్టించుకోలేదని.. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ గతిని మార్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ఒకవైపు ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ లోని సబర్మతీ నదిని 40 వేల కోట్లతో కాలుష్యాన్ని తొలగించి, సుందరీకరణ చేసి పర్యాటక ప్రాంతం చేస్తే.. మన గత ముఖ్యమంత్రి కాళేశ్వరం వంటి ప్రాజెక్టును కట్టి ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ కృషితో మూసీ కాలుష్యాన్ని తొలగించి టూరిస్టు స్పాట్ గా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. ఖచ్చితంగా మూసీ కాలుష్యాన్ని తొలగించి పర్యాటక ప్రాంతంగా చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే మూడేళ్లలో రీజినల్ రింగ్ రోడ్డు పనులను పూర్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని తేల్చిచెప్పారు.

గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఎప్పుడో పనులు జరగాల్సిన రీజినల్ రింగ్ రోడ్ పనులు ఆగిపోయాయని ఆయన ఆరోపించారు. లక్షల కోట్లు పెట్టి సాగునీటి ప్రాజెక్టులన్న గత ప్రభుత్వం రూ. 363.43 కోట్ల యుటిలీటీ చార్జీలను చెల్లించలేమని చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. దీంతో జాతీయ రహదారుల సంస్థ ఈ పనులను పెండింగ్ లో పెట్టిందని.. కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. తాను రోడ్డు రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. 363.45 కోట్ల రూపాయలను చెల్లిస్తామని కేంద్రానికి లేఖ రాసి.. స్వయంగా ఢిల్లీకి వెళ్లి గడ్కరీతో, జాతీయ రహదారుల సంస్థ ఛైర్మన్ తో చర్చించి విషయాన్ని వివరించి పనులను తిరిగి గాఢిలో పెట్టామని చెప్పారు. మా నిజాయితీతో కూడిన ప్రభుత్వాన్ని గుర్తించిన నితిన్ గడ్కరి ఒక అడుగు ముందుకేసి మేమే యుటిలిటీ చెల్లిస్తామని చెప్పడం చాలా సంతోషం కలిగిచిందని మంత్రి వివరించారు.

# మహా జాతరలో తొలి ఘట్టం పూర్తి

**ములుగు :** గిరిజనుల ఆరాధ్య దైవం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరలో తొలి ఘట్టం పూర్తయ్యింది. నిన్న కన్నేపల్లి నుండి సారలమ్మ తల్లి గద్దేపైకి చేరుకుంది. సారలమ్మ రాక ఆద్యంతం కన్నులపండుగలా సాగింది. మూడు కిలో మీటర్ల ప్రయాణానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. 8గంటలకు కన్నేపల్లి బయల్దేరిన అమ్మవారు 11.15 నిమిషాలకు మేడారం ప్రధాన దేవాలయ గద్దెలపైకి చేరుకున్నారు. సారాలమ్మ తల్లికి మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్పీ స్వాగతం పలికారు. ఆసియా ఖండంలోనే ఆదివాసీలు జరుపుకునే అతిపెద్ద పండగ మేడారం జాతర. మేడారం మహాజాతర రెండేళ్లకు ఒకసారి జరిగే వనదేవతల మహోత్సవం. జాతర సమయంలో తెలంగాణ సహా దేశం నలుమూలల నుండి కోటి ముప్పై లక్షల మందికి పైగా భక్తులు సమ్మక్క సారలమ్మల చల్లని చూపు కోసం పరితపిస్తారు. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా మేడారం జాతర నిర్వహిస్తున్నారు. మహజాతర సందర్భంగా మొదటి రోజైనా బుదవారం రోజు సారాలమ్మను, రెండవ రోజైన గురువారం రోజు సమ్మక్కను గద్దెలపై ప్రతిష్టిస్తారు. మూడవ రోజు అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చి, నాల్గవ రోజు తిరిగి వనంలోకి వెళ్తారు. కోయ గిరిజనుల ఉనికికోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన సమ్మక్క-సారలమ్మలను వనదేవతలుగా కొలుస్తూ జరుపుకునే పండగే మేడారం మహా జాతర. ములుగు జిల్లా తడ్వాయి మండలంలోని మేడారంలో జరిగే ఈ జాతర ప్రపంచం దృష్టి ని ఆకర్షస్తుంది. భక్తి పారవశ్యంతో, పునకాలతో ఉగిపోతు కోటిపైగా భక్తులు సమ్మక్క సారాలమ్మ తల్లులకు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఒకప్పుడు గిరిజన జాతరగా వున్న మేడారం జాతర నేడు సకల జనుల జాతరగా



మారిపోయింది. కులాలు మతాలు చిన్న పెద్ద అడా మగ తేడా లేకుండా అన్ని వర్గాల వారు తల్లులను దర్శించుకొని మొక్కులను చెల్లించుకుంటారు. ఈ నేపథ్యంలోనే జాతరను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. మేడారం మహా జాతరకు నెల రోజుల ముందు నుండే అమ్మవారి సన్నిధికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నటున్నారు భక్తులు. మహా జాతరలో మొదటి రోజున సారాలమ్మ తల్లిని గిరిజన సంప్రదాయం పద్దతిలో పూజలు నిర్వహించి మేడారంలోని గద్దె మీద ప్రతిష్టించారు. మహాజాతర జరిగే నాలుగు రోజులు ఎంతో ప్రత్యేకమైనవి. ఒక్కో రోజు ఒక్కో విధానంలో వనదేవతలు, వారితోపాటు సమ్మక్క సారాలమ్మల కుటుంబ సభ్యులు గద్దెల వద్దకు చేరుకొంటారు. కుటుంబ సభ్యులంతా గద్దెలపైకి చేరుకున్నాక మేడారం ప్రాంగణం శక్తి పీఠంలా మారి భక్తుల కొంగు బంగారంలా మారిపోతుంది. నిన్న, మొదటి రోజు తంతులో భాగంగా సారాలమ్మను కన్నెపల్లి గ్రామం నుండి మేడారం గద్దెకు తరలించారు. కన్నెపల్లి గ్రామం మేడారం నుండి 3 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సాయంత్రం 8గంటలకు కాక వంశీయులు, భారీ పోలీస్ బద్రత మధ్య బయల్దేరిన సారాలమ్మ మేడారం గద్దెలపైకి 11గంటల 15 నిమిషాలకు చేరుకుంది. సారలమ్మతో పాటు, ఆమె భర్త గోవిందరాజులు, తండ్రి పగిడిద్దరాజులు కూడా మేడారం గద్దెలపైకి చేరుకున్నారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నాలుగు రోజుల పండుగలో తొలిరోజు బుధవారం కన్నెపల్లి నుంచి సారలమ్మ మేడారంలోని గద్దెపై కొలువుదీరింది. పగిడిద్దరాజు, గోవిందరాజులు సారలమ్మతోనే గద్దెలపైకి చేరారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కాక వంశానికి చెందిన పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సుమారు 8 గంటలకు గుడి నుంచి వెదురుబుట్టలో అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమలు తీసుకుని మేడారానికి బయలుదేరారు. జంపన్నవాగులో నుంచి కాలినడకన సమ్మక్క గుడికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పగిడిద్దరాజు, గోవిందరాజులుతో కలిసి వడ్డెలు ముగ్గురి రూపాలను రాత్రి 11గంటల 15 నిమిషాలకు మేడారం గద్దెలపై చేర్చారు. కన్నెపల్లి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలోని మేడారం గద్దెల వద్దకు సారలమ్మ వస్తున్న వేడుకను చూసేందుకు లక్షలాది మంది భక్తులు పోటీపడ్డారు. సారలమ్మను తీసుకువస్తున్న పూజారులు వీరిపై నుంచి దాటుకుంటూ వెళ్లారు. సారలమ్మ రాకను సూచిస్తూ ఆదివాసీ పూజారులు కొమ్ముబూరలు ఊదారు. ప్రత్యేక డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయం మార్మోగింది. కన్నెపల్లి నుంచి బయలుదేరిన సారలమ్మ నేరుగా గద్దెలపైకి వెళ్లకుండా మేడారంలోని సమ్మక్క పూజా మందిరానికి చేరుకున్నది. అప్పటికే గోవిందరాజు, పగిడిద్దరాజు అక్కడికి చేరుకొన్నారు. పూజారులందరూ సంయుక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కట్టువేసిన

## మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు సాధ్యం కాదు



-మొదటి పేజి తరువాయి

పండుగగా గుర్తించాలంటూ ఇటీవల వస్తున్న ప్రతిపాదనలపై కిషన్ రెడ్డి స్పందించారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించాలని చాలామంది అడుగుతున్నారని, అయితే, జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదని, అందువల్ల మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేస్తానని కిషన్ రెడ్డి చెప్పారు. ముందుగా ములుగు జిల్లాలో పర్యటించిన ?కిషన్‌రెడ్డి గట్టమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేంద్రీయ విశ్వ విద్యాలయానికి ఎంపిక చేసిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. మరోసారి బీజేపీ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా గిరిజన రిజర్వేషన్లు అమలు చేస్తామని వెల్లడించారు. ములుగులో గిరిజన వర్సిటీ తాత్కలిక క్యాంపస్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్సిటీలో ఎక్కువ సీట్లు తెలంగాణ విద్యార్థులకు కేటాయించేలా చూస్తామని పేర్కొన్నారు. ఇక, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం టెంపరరీ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది అమ్మవార్ల దయగానే భావిస్తామని తెలిపారు. ఈ ట్రైబల్ వర్సిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉంటుందని కిషన్ రెడ్డి వివరించారు. వర్సిటీ భవనాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని, ఈ ఏడాదే ప్రవేశాలు ఉంటాయని వెల్లడించారు. వర్సిటీలో అధిక భాగం సీట్లు తెలంగాణ విద్యార్థులకే కేటాయిస్తారని స్పష్టం చేశారు.

## కిషన్ రెడ్డికి ఇంగిత జ్ఞానం లేనట్టుంది

**హైదరాబాద్ :** కిషన్ రెడ్డి.. కాంగ్రెస్ ని విమర్శించే ముందు బీజేపీ హామీల గురించి ఆలోచించుకో ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఏది మాట్లాడాలో..ఏది మాట్లాడకూడదు అనే ఇంగిత జ్ఞానం లేనట్టు అనిపించింది. . కాంగ్రెస్ అధికారంలో కి వచ్చి 2 నెలలు అయ్యింది.. 20 కోట్ల మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చెశారు. . కిషన్ రెడ్డి.. ఉచిత బస్సు ప్రయాణం నిజం కాదా..? ని కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏమైతుంది అని తెలుసుకోలేని నువ్వు ఏం రాష్ట్ర అధ్యక్షుడు వి.. నువెం కేంద్ర మంత్రివని అన్నారు. నల్లధనం తెస్తా..పేదల ఎకౌంట్ లో వేస్తా అని మోడీ చెప్పిన మాట గుర్తు లేదా. మీ పార్టీనే ఇచ్చిన హామీ అమలుచేయలేదు.. నువ్వు మమ్మల్ని ప్రశ్నించే హక్కునీకు ఎక్కడిది. 2 కోట్ల ఉద్యోగాలు ఏడాదికి ఇస్తా అన్నావు.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావో చెప్పి.. మమ్మల్ని అడుగు. నేను..నువ్వు ఇద్దరం కలిసి ఆర్టీసీ బస్సు ఎక్కుదాం. సోనియాగాంధీ ఇచ్చిన హామీ అమలు అయ్యిందో లేదో అడుగు దాం.. నువ్వు ధైర్యం చేస్తావా. కాంగ్రెస్ మీద బురద జల్లాలి అని బీజేపీ చూస్తోంది. గుర్రం ఎక్కినోడి కథ లెక్క ఉంది కిషన్ రెడ్డి తీరుని మండిపడ్డారు. మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పు.. తర్వాత నీకు సమాధానం చెప్తాం. కిషన్ రెడ్డి.. ఆగమేఘాల మీద రాష్ట్ర అధ్యక్షుడు ఎందుకు అయ్యాడు. బండి సంజయ్ ని కారణం లేకుండా ఎందుకు తప్పించారు చెప్పు. . కేసీఆర్ ని బండి సంజయ్ తిడుతున్నాడు అని..కేసీఆర్ ప్యాకేజి లో కిషన్ రెడ్డి బీజేపీ ప్రెసిడెంట్ అయ్యాడు. ఇది మీ పార్టీ నేతలు అంటున్న మాట అని అన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలి

-మొదటి పేజి తరువాయి



రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిందని వివరించారు. లతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో సమ్మక్క-సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. సమైక్య పాలకుల ఏలుబడిలో ఒకప్పుడు కల్లోలిత ప్రాంతంగా అలజడులకు గురైన గోదావరి లోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని తెలిపారు.

దేశం నలుమూలల నుంచి అడవితల్లుల దర్శనార్థం వచ్చే కోట్లాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

## గొర్రెల స్కాం కేసులో కీలక పరిణామం




**హైదరాబాద్:** గొర్రెల స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గొర్రెల పంపిణీలో భారీగా అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ దర్యాప్తు ముమ్మరం చేసింది. నలుగురు పశుసంవర్ధక శాఖ అధికారులను ఏసీబీ అరెస్టు చేసింది. ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు, ఒక డిప్యూటీ డైరెక్టర్, ఒక డిస్ట్రిక్ట్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్లను ఏసీబీ అదుపులోకి తీసుకుంది. రవి, ఆదిత్య కేశవ సాయి, రఘుపతి రెడ్డి, సంగు గణేష్‌లను ఏసీబీ అరెస్ట్ చేసింది. ప్రైవేట్ వ్యక్తులతో కలిసి బినామీ ఖాతాలు తెరిచిన పశు సంవర్ధన శాఖ అధికారులు.. 2.10 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను మళ్లించారు. రికార్డుల పరిశీలన, బాధితుల నుంచి వివరాలు సేకరించి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. బినామీల పేర్లతో నిధులను దారి మళ్లించారనే ఆధారాలను సేకరించారు. ఈ కేసులో పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్ల పాత్రలపైనా ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ పథకంలో భారీగా అవకతవకలు జరిగాయన ఇటీవల కాగ్? కూడా తన నివేదికలో పేర్కొన్న సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

# ప్రాణాంతకం జలభీతి వ్యాధి

ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ద్వారా వ్యాపి స్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి -ఎక్కువగా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమించ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్క ప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక - లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్క తదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది. రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంత కం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్క కాటు వలన సంభవించే మానవ మరణాల లో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగు తున్నాయి. 59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి వల్ల మరణిస్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునై టెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహా ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యాని మల్ హెల్త్ , ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ, 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహర ణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు (వ్యాక్సిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము. రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్-సెఫలైటిస్' అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్-సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పిస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్స్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ - ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది. జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్-వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును. మనుషుల లోను, జంతువుల లోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడు కోవచ్చు. 1885 లో లూయిస్ పాచ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్షిన్ ని కనుగొన్నారు. దీనిని ాూ=ఎ అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 లో ఉపయోగించారు. రేబిస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగ శాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి సుబ్కుటేనియస్ గా ఇంజక్షన్ చేస్తారు. ఈ పాత వాక్షిన్ వల్ల పోస్టు వాక్షినేషన్ ఎన్కెఫలైటిస్ అనే సీడు ఎఫక్ట్ ఉన్నందున రాను రాను హ్యూమన్ డిప్లోయిడ్ సెల్ వాక్షిన్ 1967 లో తయారవడం మొదలైనది. తరువాత చిక్ ఎంబ్రియో, డక్ ఎంబ్రియో, ఆ తరువాత వెరో సెల్ కల్చర్ ద్వారా కోతి మూత్రపిండాల కణాల కల్చర్ ద్వార, పూరిఫైడ్ వెరోసెల్ రేబిస్ - వాక్షిన్ తయారవు తుంది. ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశువైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్షిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్షిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్షిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి. గాయము చీము పట్టకుండా యాంటి బయోటిక్సు వాడాలి. వాక్షిన్ ఇచ్చే ముందు ఆయా జంతువులు 10 రోజులు నిజముగా రేబిస్ అయినదో కాదో పరిశీలనలో వుంచాలి. ప్రస్తుతం మార్కెట్ లో 5 నుండి 6 రకాల వాక్షిన్లు దొరుకు తున్నాయి. కుక్క పిచ్చి ప్రవర్తన చూడాలి. సొంగ కార్చు చున్నదేమో చూడాలి. గజ్జి వగైరా వున్నాయేమో చూడాలి. పెంచిన కుక్కా, వూర కుక్కా అడిగి తెలుసుకోవాలి. తెలిసి ప్రతి పిచ్చి కుక్క కాటుకి పూర్తి కోర్సు ఇంజక్షన్లు వేసుకోవాలి. వాక్షిన్ తీసికోని కేసులలో రేబీస్ వ్యాధి పూర్తిస్థాయిలో వచ్చి మనిషి చనిపోవును. ఈ వ్యాధికి చికిత్స లేదు.

# ఆదర్శప్రాయుడు కొండా వెంకటప్పయ్య



ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్థానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్ప య్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడిన త్యాగధనుడు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది.

ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు."విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది.కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 - ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు. ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు.1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు.

1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ - చమ్స్?ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు.1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు.1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది. 1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు. 1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

# మారిషస్‌లో తెలుగు వెలుగు

ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు గా కలిగి ఉంది. 1630 - 1710 డచ్ కాలనీగా 1715 - 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు.

ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ




భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి.

మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుం డటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది.

ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వ భాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చు కోవడంతో పాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం.మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగష్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు. మారిషస్ దీవిలో తెలుగు భాషోన్న తికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్.

మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.

# స్థానిక వార్తలు

## శివాలయం విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని ఎడ్దూర్ గ్రామంలో శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి ముధోల్ మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, పిఎస్సిఎస్ చైర్మన్ సిరిపురం రత్నాకర్ రావు, వైస్ చైర్మన్ గంగాధర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పటీల్, పిఎసిఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని పిప్రి గ్రామంలో రూ.7 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్రైనేజ్ పనుల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రారంభించారు. అనంతరం శివపార్వతులకళ్యాణోత్సవం, ఆలయ రెండవ వార్షికోత్సవ వేడుకల్లో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజక వర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కనీస అవసరాలైనా సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం,త్రాగునీరు సాగునీరు, రహదారుల నిర్మాణం, తదితరాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మండల సీనియర్ నేతలు,బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలలో అన్నప్రాసన



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండలములోని తొర్తి, గుమ్మిర్యాల్, దొంచంద, ఏర్గట్ల అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ అభియాన్'లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ..మొదటి ఆరు నెలల పాటు తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహార అవసరం పై తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి తల్లులు, బాలింతలు, గర్భిణులు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల (మోర్తాడ్):** భారత దేశానికి తొలి విద్య శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను బహుజనులు స్మరించుకున్నారు. గురువారం మోర్తాడ్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ, ఎస్సీ, ముస్లిం సంఘాలు సంయుక్తంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి నిర్వహించారు. ఇందులో వక్తలు మాట్లాడుతూ.. డాక్టర్ బి.అర్ అంబేద్కర్ ఆశించినట్లు దేశానికి ఓ ముస్లిం మేధావి విద్య మంత్రి కావడం చాలా గొప్ప విషయం. అయితే నేడు చదువు, విద్య ప్రవేటికరణ బ్రాహ్మణికర్ణకు గురికావడం అత్యంత శోచనీయం అని అన్నారు. నూతన విద్యా విధానానికి విరుద్ధంగా దేశ ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత బి.అర్.ఎస్ మండల కోఆప్షన్ మెంబర్ ఇంతియాజ్ అహ్మద్, జైభీం శివ శక్తి ప్రముఖులు డి.ఎల్ మాలజీ, వడ్ల రాజేశ్వర్, ప్రసాద్ రజక, తీగల నాగేష్ మాలజీ, దళిత సంక్షేమ సంఘం నేతలైన మల్లురి రాజారాం, జంభవా చమార్, అడ్వకేట్ రాజేశ్వర్, మామిడి గంగాధర్, ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం నేతలైన దేవా పద్మారావు, సిరికొండ శ్రీకాంత్, మూల్ నివాసి మాలజీ, సురేష్ వాగ్మారే, గన్నారపు శంకర్, జర్నలిస్ట్ అంగులీ మాలజీ తదితర్లు పాల్గొన్నారు.

# మల్లన్న జాతర కు ముస్తాబైన ఆలయం

### జాతరకుఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు





**వాస్తవ నేస్తం,ముధోల్:** మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో మల్లన్న దేవుని జాతర శుక్రవారం నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ, గ్రామస్తులు తెలిపారు. ఈ జాతర నేటినుండి ప్రారంభం శుక్రవారం నుండి 27వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ నెల 23న రాత్రి మల్లన్న దేవుని కళ్యాణ మహోత్సవం, 24న చల్లని అంబళ్ళు, 25న దేవుని పల్లకి ఊరేగింపు, 26న కుస్తీ పోటీలు, రాత్రి అగ్నిగుండా ప్రవేశం, సుమారు రూ.లక్ష తో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి సైతం మల్లయోధులు తరలివస్తారు. కుస్తీ పోటీల్లో మొదటి విజేతకు 10 వేల నగదు.50 గ్రాముల వెండికడియం, రెండవ విజేతకు 5వేల నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 27న అడపడుచుల జాతర, అంబలి కుండా ఇంటికి తేవడంతో జాతర ముగుస్తుంది. ఈ జాతరకు బైంసా నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ గ్రామంలో ప్రతి సంవత్సరం దేవుని కళ్యాణం జరిగిన తర్వాత నే గ్రామంలో పెళ్లి కార్యక్రమాలు చేయడం ఆనవాయితిగా వస్తుంది. ఈ జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ, గ్రామ పంచాయతీ, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కనకాపూర్ కు చేరుకున్న మల్లన్న**

**దేవుని పల్లకి...**

నేటి నుండి ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో మల్లన్న దేవుని జాతర ఐదు రోజు లపాటు ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంది. దీంతో గురువారం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఆయా వీధుల్లో భాజా భజంత్రీలతో మల్లన్న పల్లకి ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు మల్లన్న దేవు ని దర్శించుకుని బియ్యం, కానుకలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరము జాతర కంటే ముందు నియోజకవర్గంలోని ఆయా మండలాల లోని ఈ పల్లకి వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# మహిళా కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన రవిసింగ్

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కూకట్ పల్లి బాలనగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో "అశోక్ ఫ్యాబ్రికేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో స్వప్న అనే కార్మికురాలు గత 16 సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీకి కొన్ని రోజులు వెళ్లలేదు, అ తర్వాత కంపెనీకి వెళ్తే కంపెనీ యాజమాన్యం కంపెనీకి వద్దు అని యజమాన్యం పనిలో నుంచి తీసేయడం జరిగింది... స్వప్న అనే కార్మికురాలు యజమాన్యంతో నేను కంపెనీకి వస్తాను తీసుకోండి అని ఎన్నిసార్ల చెప్పిన యజమాన్యం మాత్రం నిర్లక్ష్యం వహించి తీసుకోలేదు...ఆ తర్వాత కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక గత 16 సంవత్సరాల నుంచి డ్యూటీ చేస్తున్న కాబట్టి నాకు రావలసిన గ్రాడ్యుయేట్ ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినా కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకుండా బయటకు పంపేవారు.. గత కొన్ని రోజుల తర్వాత ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తెలుసుకుని వాళ్ళకు తెలిసిన సన్నిహితుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే



స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యుయేట్ మొత్తం 50/-వేల రూపాయలను ఇప్పించారు. కార్మికురాలు స్వప్న మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


## శిరిడి సాయినాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లక్ష్మీబాయి దంపతుల 35 వివాహ వార్షికోత్సవం సందర్భంగా షిరిడి సాయినాధుని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తూముకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయినేని తులసిరావు దంపతులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ మహ శివ పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నియోజకవర్గ పరిధిలోని దుందిగల్ పట్టణంలో బండ శ్రీశైలం కురుమ శివ గురుస్వామి నిర్వహించిన శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహ శివ పడిపూజ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కుత్బుల్లా పూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం నల్లగుట్ట శ్రీభ్రమరాంభ మల్లికార్జున దేవస్థానం ఆవరణలో ఈనెల 24వ తేదీన జరుగనున్న ద్వాదశ జ్యోతిర్లింగ శివ పడిపూజ మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను శివ గురుస్వాములతో కలిసి పోస్టరును ఆవిష్కరించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు రుద్ర



జనార్ధన్, చందు గురుస్వామి, దూదిమెట్ల సోమేష్ యాదవ్, అత్వెల్లి శ్రీనివాస్ గౌడ్, మామిండ్ల సత్య నారాయణ(వేణు), గంజి మల్లేష్ కురుమ, గుమ్మడిదల రాజేష్, శ్రీనివాస్ చారి, పిట్ల రామరాజు ముదిరాజ్, మధ న్ రెడ్డి, సత్యనారాయణ చారి, శివ స్వాములు, దుందిగల్ పట్టణ పుర ప్రముఖులు, శివ భక్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కిందికుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలన

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఒకప్పుడు రాళ్ళు, రప్పలతో మురికి కూపం లాగా ఉన్న కిందికుంట చెరువు కు మహర్దశ వచ్చినది అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యుజిడి నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము, చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నాం అని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు ప్రణాళికతో, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియ



చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ విశ్వం, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్ నాయక్, కాంట్రాక్టర్ నాగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం :**మండలం ఎడ్దూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మండల నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం శంకుస్థాపన



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్, బాలాజినగర్లో శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల భాస్కర్ రావు, సాదు ప్రతాప్ రెడ్డి, ఆలయ ఫౌండర్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ట్రెజరర్ చిత్త భాస్కర్, సెక్రటరీ ప్రభాకర్,సతీష్, జగదీష్, సింగంశెట్టి రాజు, సునీల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ విద్యుత్ సరఫరలో అంతరాయం సరఫరా బంద్

**వాస్తవ నేస్తం,వైరా:** మున్సిపాలిటీ పరిధిలో ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ప్రజలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించగలరని విద్యుత్ కార్యాలయం తెలిపింది ద్వారా క నగర్, పాత గ్రామ పంచాయతీ రోడ్డుహనుమాన్ బాజర్,బిసి కాలనీఎక్సైజ్ ఆఫీస్,పాత తండాశాంతి నగర్,టిచ్చర్స్ కాలని అయ్యప్ప స్వామి ఆలయంవైష్ణవి ఫ్యాక్టరీ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులు నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యయత్నం

**కాపాడిన పోలీసులు**



**వాస్తవ నేస్తం,వైరా:** కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన వైరాలో వైరా మున్సిపాలిటీలోని 15వ వార్డు దిద్దుపూడిగ్రామం కు చెందిన సామినేని సౌజన్య వైరా కు చెందిన సామినేని వంశీ ఇద్దరు ప్రేమ వివాహం చేసుకున్నారు .గత నాలుగు సంవత్సరాల నుండి కుటుంబ కలహాలతో విసుకు చెందిన సౌజన్య గురువారం వైరా రిజర్వాయర్ వద్ద సెల్ ఫోను, స్కూటీ తాళం చెప్పులు విడిచి రిజర్వాయర్ లో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది దూకిన వెంటనే . ఆమె మనసు మార్చుకొని కాపాడండి కాపాడండి అంటూ అరవటంతో అటుగా వెళుతున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటా హుటిన వైరా ఎస్సై పోలీసులు తాడుతో ఆమెను కాపాడారు అనంతరం ఆమెను స్థానిక హాస్పటల్లో చికిత్స చేయించారు సౌజన్యకు ఒక నాలుగేళ్ల పాప వుంది సంఘటనపై వైరా పోలీసులు కేసు నమోదు చేశారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్ :** కూకట్పల్లి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో నేడు కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం. ఈ సందర్భంగా 128 చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ డివిజన్ పరిధి లోగల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. అభివృద్ధి పనుల ప్రతిపాదనలు: 1. వల్లభాయ్ పటేల్ నగర్ అంతర్గత లేన్ల సిసి రోడ్లు వేయడం 2. చింతల్ స్మశాన వాటిక అభివృద్ధికి మరుగుదొడ్లు, గ్యాలరీ, ప్రవేశ ఆర్చ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం. 3. భగత్సింగ్ నగర్ స్మశానవాటిక డెవలప్మెంట్ కోసం ప్రవేశ ద్వారం మరియు ఫుట్పాత్ల పనులు. 4. భగత్సింగ్ నగర్ హిందూ స్మశాన వాటిక వద్ద ఫుట్పాత్ను బర్నింగ్ ప్లాట్ఫారమ్, వాష్రూమ్లు, ఎంట్రన్స్ ఆర్చ్, కాంపౌండ్ వాల్ వంటి ప్రాథమిక సౌకర్యాల పనులు. 5. భగత్సింగ్ నగర్ ముస్లిం శ్మశాన వాటిక వద్ద ఫుట్పాత్ను వాజుఖానా , వాష్రూమ్లు, ఎంట్రన్స్ ఆర్చ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి ప్రాథమిక సౌకర్యాల పనులు. 6. రోడ్మెస్త్రీ నగర్లో రాయల్ స్టార్ స్కూల్ నుండి ముస్లిం శ్మశాన వాటిక వరకు ఎస్డబ్ల్యూడి(బాక్స్ డ్రైన్) నిర్మాణం. 7. హెచ్ఎంటి కాలనీలో మునిసిపల్ ఎక్స్ రోడ్ నుండి వెంకటేశ్వర గుడి దగ్గర నుండి మస్జీద్ వరకు బిటి రోడ్ పునరుద్దరణ పనులు. 8. దుర్గయ్య నగర్ లో గల రెండు కల్వెర్ట్(బ్రిడ్జ్) పునరుద్దరణ పనులు. 9. రోడ మేస్త్రి నగర్ బిలో అక్సా మసీదుకు ఎదురుగా 19 బ్లాక్లో అంతర్గత లేన్ల వద్ద సీసీ రోడ్ల పనులు. 10. రంగా నగర్ రోడ్ నెంబర్ 4 నుండి 9 వరకు సిసి రోడ్ల పనులు. 11. పట్వారీ ఎన్క్లేవ్ మరియు షారోన్ చర్చి వద్ద సిసి రోడ్ల పనులు. 12. భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ 46 నుండి 57 వరకు సిసి రోడ్ పనులు. 13. భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ 1 సిసి రోడ్ పనులు. 14. భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ 2 సిసి రోడ్ పనులు.15. ఎన్ఎల్బి నగర్, పద్మశాలిభస్తి అంతర్గత లేన్ల సిసి రోడ్ల పనులు. 16. వివేకానంద నగర్ మరియు పద్మశాలిభస్తి యొక్క రోడ్ నెంబర్ 5 అంతర్గత సిసి రోడ్ల పనులు. 17. ఓల్డ్ చింతల్ అంతర్గత లేన్ల సీసీ రోడ్ల పనులు 18. చంద్రా నగర్ రోడ్ నెంబర్ 11 సిసి రోడ్ పనులు. 19. భగత్సింగ్ నగర్ లైబ్రరీ నుండి స్మశాన వాటిక వరకు సీసీ రోడ్ల పనులు. 20. శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్కు కాంపౌండ్ వాల్, వాష్రూమ్ల నిర్మాణ పనులు. ఈ పనులను వెంటనే మంజూరు చేయాలనీ జోనల్



కమీషనర్ ని కోరగా వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో విడుతాలవారీగా మంజూరు చేస్తారని హామీ ఇచ్చారు.

# సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**వాస్తవ నేస్తం,బోనకల్:** చలో ఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువ రైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మను వైరా- మధిర ప్రధాన రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ.. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందెన్నారు. కేంద్ర మంత్రుల బృందం తో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తన 'ఢిల్లీ చలో' ర్యాలీని తిరిగి చేపట్టడంతో, పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరీ, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుచుకు



పడ్డారుని, తీవ్రంగా గాయపడిన ముగ్గు రు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర అసుపత్రికి తరలించారని అప్పటికే శుభక్కరమ్(21) మృతి చెందాడరన్నారు. పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని కాల్పులు చేయటం దుర్మార్గమన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని దేశ వ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తంచేశారు. సోమనాథన్ సిఫారస్ ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యంగల కరుణాకర్, యంగల వెంకటమ్మ, సునీత, సుజల మండల రైతు సంఘం నాయకులు తోటపల్లి కోటి, చావా రామకృష్ణ మాతంగి జనార్దన్ రావు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమంలో కవల సోదరుల జన్మదిన వేడుకలు



**వాస్తవనేస్తం,వైరా:** అంతర్జాతీయ కవలలు దినోత్సవం (ట్విన్స్ డే) నాడు జన్మించిన కవల సోదరులు, మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, గుడిమెట్ల వెంకట రోషన్ పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. గురువారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించటం, ఆదరించడం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్ధులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహము ఇంచార్జీ కే.విజయ కుమారి, దమయంతమ్మ, మంగమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**వాస్తవ నేస్తం,అనంతగిరి:** మార్చ్ 3 2024 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ పై ఆరోగ్య కార్య కర్తలకు అంగన్వాడీ టీచర్ల కు ఆశాకార్యకర్తలకు అవ గాహన కార్యక్రమం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం త్రిపు రవరంలో జరిగింది. ఈ సందర్భంగా త్రిపురవరం



ప్రాథమికఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడు తూ 3 మార్చ్ 2024 న జరిగే పల్స్ పోలి యో కార్యక్రమంకు మండలస్థాయి అధికారుల సహకారం ఉండాలని, అందరి సహకారంతో పల్స్ పోలియో విజయవంతం చేయాలని కోరారు. ఈ పల్స్ పోలియో కార్య క్రమానికి స్పెషల్ ఆఫీసర్ల, గ్రామ కార్యద ర్శుల, అంగన్వాడీ సిబ్బంది తో సమన్వయం సహకారం చాలా ముఖ్య మైందని తెలిపారు. మార్చి 3న 2024 న 26 పల్స్ పోలియో బూతులలో పోలియో చుక్కలు వేస్తారని, 4,5 తారీకులలో ఇంటింటి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆ రోజు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ప్రతి ఒక్కరూ కూడా పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో పల్లె దవాఖాన వైద్యాధి కారులు హరినాథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్ హెల్త్ అసిస్టెం ట్ కృష్ణమూర్తి ఆరోగ్య కార్య కర్తలు ఆశా కార్యకర్తలు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి పోరుయాత్ర..

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఇటీవల నల్గొండలో నిర్వహించిన బహిరంగ సభ తర్వాత మరో సభను ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల తర్వాత నల్గొండలో తొలి సభ పెట్టగా.. తాజాగా రెండో సభను హైదరాబాద్ లో నిర్వహించాలని చూస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూలు మార్చి రెండో వారంలో విడుదల అవుతుందని ప్రచారం జరుగుతోంది. ఆలోపే త్వరలో హైదరాబాద్లో భారీ బహిరంగ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు సమాచారం. గోదావరి, కృష్ణా జలాలపై బీఆర్ఎస్ నీటి పోరు యాత్ర పోరు చేయనున్నట్లు తెలిసింది. కాళేశ్వరం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి నీటి పోరు యాత్రను బీఆర్ఎస్ మొదలు పెట్టనుంది. ఇటు కృష్ణా.. అటు గోదావరి నుంచి బీఆర్ఎస్ నీటి పోరు యాత్ర ఉండనుంది. అందులోభాగంగా కాళేశ్వరం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి పోరు యాత్ర మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో నీటిపారుదల అంశంపై ఇటీవల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ వేదికగా ఇరు పార్టీల నాయకులు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. దీనిపైనే బీఆర్ఎస్ పార్టీ నల్గొండలో భారీ సభ నిర్వహించింది. ఈ సభలో కేసీఆర్ తాను పదవి దిగిపోయాక తొలిసారిగా ప్రజల మధ్యకు వచ్చి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డుకు (కేఆర్ఎంబీ)కి అప్పగించడాన్ని నిరసిస్తూ ఈ సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఇప్పుడు మరో సభ హైదరాబాద్లో నిర్వహించాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో యాక్టివ్ అవుతున్నట్లు ఈ యాత్ర ద్వారా తెలుస్తోంది. నల్గొండ సభ సక్సెస్తో జోష్లో ఉన్న బీఆర్ఎస్.. ఇదే ఊపులో నీటి పోరుయాత్ర చేసి తమ పాలనకు,

## ఆయకట్టుదారులకు విజ్ఞప్తి

**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** నిర్ణీత ప్రణాళిక ప్రకారం నేటి నుండి కాకతీయ కాలువ ద్వారా జోన్ - 2 ఆయకట్టుకు సాగునీరు ఇవ్వబడుతుంది. కావున జోన్ - 1 పరిధిలోని అన్ని తూములను నేటి నుండి పూర్తిగా మూసి ఉంచే విధంగా సంబంధిత అధికారులకు సూచించడమైనది. కాకతీయ కాలువలో నీటి ఉధృతి అధికంగా ఉండడంతో కాలువ దరిదాపుల్లోకి ప్రజలు ఎవరు రావద్దని, ఆయకట్టు రైతులు సహకరించాలని కాకతీయ కాలువ అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# స్థానిక వార్తలు

## కోల్ ఇండియా రూ.16,500 కోట్ల పెట్టుబడులు



**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద బగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.16,500 కోట్ల పైగా పెట్టుబడుల వ్యయం చేయనుందని బగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత బగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా 80 శాతం వాటా కలిగి ఉంది. ”2023-24కు గాను సిఐఎల్, ఎన్ఎల్‌సిఐఎల్ సంస్థలు మరోమారు తమ పెట్టుబడుల లక్ష్యం కంటే ఎక్కువగా వ్యయం చేస్తున్నాయి. రెండు సంస్థలు కూడా భారత వృద్ధిలో కీలక భాగస్వామ్యం అవుతున్నాయి.” అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఎన్ఎల్‌సి ఇండియా రూ.2,880 కోట్ల పెట్టుబడుల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కాగా మంత్రిత్వ శాఖ రూ.21,030 కోట్ల పెట్టుబడుల లక్ష్యాన్ని పెట్టుకుంది. గడిచిన కొన్ని ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వ బగ్గు సంస్థలు అంచనాలు మించి పెట్టుబడులు చేస్తున్నాయి. 2021-22లో కోల్ ఇండియా, ఎన్ఎల్‌సిఐఎల్‌లు వరుసగా 104.88 శాతం, 123.33 శాతం చొప్పున పెట్టుబడుల లక్ష్యాన్ని చేరాయి. 2022-23లో ఇరు సంస్థలు 113 శాతం లక్ష్యాన్ని నమోదు చేశాయి.

## భారత్ చమురు ఉత్పత్తుల జోరు




**న్యూఢిల్లీ:** చౌక ధరలో ఆఫర్ చేస్తుండటంతో రష్యా నుంచి భారత్ చమురును భారీగా దిగుమతి చేసుకుంటోంది. దిగుమతైన చమురుతో కొంతమేర పెట్రోలియం ప్రొడక్టులను రూపొందిస్తోంది. వీటిని తిరిగి ఎగుమతి చేస్తోంది. అయితే వీటిలో మూడో వంతు ప్రొడక్టులను జీ-7 తదితర సంపన్న దేశాలకు ఎగుమతి చేస్తుండటం ప్రస్తావించదగ్గ అంశం! ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పలు యూరోపియన్ దేశాలు రష్యన్ చమురు ధరలపై పరిమితులు విధించాయి.అయితే శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను ఆయా దేశాలు కొనుగోలు చేసేందుకు విధానాలు అనుమతిస్తున్నాయి. వెరసి చట్టబద్ధంగా భారత్ నుంచి చమురు ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నాయి. నిజానికి రష్యా చమురు కొనుగోలుపై జీ7, ఈయూ, ఆస్ట్రేలియా ఎలాంటి ఆంక్షలనూ అమలు చేయనప్పటికీ 2022 డిసెంబర్‌లో బ్యారల్ ధర 60 డాలర్లకు మించి కొనుగోలు చేయకుండా పరిమితి విధించుకున్నాయి. తద్వారా రష్యాకు అధిక ఆదాయం లభించకుండా అడ్డుకునేందుకు నిర్ణయించాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో చమురు ధరలు జోరందుకోవడంతో రష్యా అదనపు లబ్ధి చేకూరకుండా చెక్ పెట్టేందుకు తీర్మానించాయి. అయితే ఆపై భారత్ నుంచి రష్యా చమురు ద్వారా తయారైన 6.65 బిలియన్ డాలర్ల(6.16 బిలియన్ యూరోలు) విలువైన చమురు ఉత్పత్తులు ఆయా దేశాలకు ఎగుమతి అయినట్లు ఫిన్లాండ్ సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్(సీఆర్ఈఏ) వెల్లడించింది. వీటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన గుజరాత్ జామ్‌నగర్ రిఫైనరీ నుంచి 5.2 బిలియన్ యూరోల ఎగుమతులున్నట్లు ఒక నివేదికలో పేర్కొంది.

# దేశం వైపు విదేశీ సంస్థల చూపు



**న్యూఢిల్లీ:** దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను ఏర్పాటు చేసేందుకు విదేశీ సంస్థలు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నాయి. భారత్‌లో నిర్మాణ రంగ వ్యయాలు తక్కువగా, నైపుణ్యం-ప్రతిభ కలిగిన ఉద్యోగుల లభ్యత ఎక్కువగా ఉండటం వల్లే ఆయా దేశాల్లోని కంపెనీలు తమ జీసీసీల కోసం ఇటువైపు చూస్తున్నాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొల్లీర్స్ ఇండియా అంటున్నది. ‘భారత్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు-నూతన విశ్వాసం’ పేరుతో బుధవారం ఓ నివేదికను కొల్లీర్స్ ఇండియా విడుదల చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25) 4.5 నుంచి 5 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను విదేశీ కంపెనీలు లీజుకు తీసుకోవచ్చని కొల్లీర్స్ అంచనా వేస్తున్నది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో ఏ గ్రేడ్ కార్యాలయ స్థలాలకు డిమాండ్ మరింతగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అలాగే 2022-23లో దేశంలోని 6 ప్రధాన నగరాల్లో 3.95 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజుకు పోయిందని గుర్తుచేసింది. నిజానికి దేశీయ ఆఫీస్ స్పేస్ డిమాండ్‌లో 40 శాతం జీసీసీ కంపెనీలదేనని కొల్లీర్స్ పేర్కొన్నది. కాగా, దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ జీసీసీల ఏర్పాటును విదేశీ బహుళజాతి సంస్థలు పరిశీలిస్తున్నాయని చెప్తున్నది. అయితే ఇంకా వెంటాడుతున్న కరోనా భయాలు, అంతర్జాతీ య ఆందోళనకర పరిస్థితుల మధ్య కంపెనీలు జీసీసీల ఏర్పాటు విషయంలో వేచిచూసే ధోరణినే అవలంభిస్తున్నట్టు కొల్లీర్స్ తెలిపింది. దేశంలో జీసీసీలను ఏర్పాటు చేయాలని భావించిన విదేశీ కంపెనీలు.. హైదరాబాద్‌కే పెద్దపీట వేశాయి. ఈ క్రమంలోనే బెంగళూరు తర్వాత హైదరాబాదే ఎక్కువ జీసీసీలను అందిపుచ్చుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం నుంచి కూడా ఈ మేరకు కావాల్సిన సహకారం అందడంతో జీసీసీల హబ్‌గా హైదరాబాద్ నిలిచింది.

# చిప్ తయారీకి విధానాలు ముఖ్యం




**ముంబయి:** దేశీయంగా చిప్ తయారీ వ్యవస్థ విజయవంతమయ్యేందుకు విధానాలలో స్పష్టత, నిలకడ అవసరమని మనీష్ భాటియా పేర్కొన్నారు.అత్యధిక పెట్టుబడుల ఆవశ్యకత కలిగిన పరిశ్రమకావడంతో ఈ రెండింటికీ ప్రాధాన్యత ఉన్నట్లు యూఎస్ చిప్ తయారీ దిగ్గజం మైక్రాన్ టెక్నాలజీ గ్లోబల్ కార్యకలాపాల ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ మనీష్ తెలియజేశారు. మైక్రాన్ టెక్నాలజీస్ దేశీయంగా గుజరాత్‌లోని సణంద్‌లో 2.75 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో సెమీకండక్టర్ అసెంబ్లీ, ప్యాకేజింగ్ ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. ఐటీ పరిశ్రమల సమాఖ్య నాస్కామ్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సదస్సులో భాటియా ప్రసంగించారు. చిప్ తయారీ వ్యవస్థ వేళ్లూనుకునేందుకు దేశీయంగా ఎన్ని సౌకర్యాలను కల్పించినప్పటికీ విధానాలలో స్పష్టత, నిలకడ కీలకపాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. చిప్ తయారీలో విస్తారిత వ్యవస్థకు ఇవి దోహదం చేస్తాయని తెలియజేశారు. ఇతర అభివృద్ధి చెందుతున్న పలు దేశాలతో పోలిస్తే భారత్‌కు పలు ప్రయోజనాలున్నాయని, దీంతో తయారీ రంగంలో భారీ పెట్టుబడులకు అవకాశమున్నదని మనీష్ భాటియా వివరించారు. వెరసి మైక్రాన్ వంటి మరిన్ని దిగ్గజాలను ఆకట్టుకోవాలంటే రానున్న ఐదేళ్లకుకాకుండా 25 ఏళ్లకుమించి విధానాలకు తెరతీయవలసి ఉన్నట్లు ప్రస్తావించారు. సణంద్‌లో ప్లాంటు ఏర్పాటుకు గతేడాది సెప్టెంబర్‌లో మైక్రాన్ తెరతీయగా.. 2024 డిసెంబర్‌కల్లా ప్రారంభంకాగలదని అంచనా. 2025 ప్రారంభంలో ప్లాంటు సిద్ధంకాగలదని భాటియా తాజాగా అభిప్రాయపడ్డారు. ఈ ప్లాంటుకు కేంద్ర నుంచి సవరించిన అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ పథ కంకింద అనుమతి లభించిన విషయం విదితమే.

## స్పోర్ట్స్

### మ్యాక్స్‌వెల్ స్టయిల్లో సిక్సర్ బాదేసి..

# ఆ వెంటనే రిటైర్డ్ హర్ట్




శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిశాంక కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీతో రికార్డులు నెలకొల్పిన విషయం తెలిసిందే. అఫ్గనిస్థాన్‌పై ఈ ద్వి శతకం బాదిన అతడు తాజాగా టీ20ల్లో 10వ హాఫ్ సెంచరీ బాదాడు. బుధవారం అఫ్గనిస్థాన్‌తో జరిగిన మూడో టీ20లో నిశాంక అనూహ్యంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ స్టయిల్లో సిక్సర్ బాదాడు. మోకాలిపై కూర్చొని మిడ్‌వికెట్ మీదుగా బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. ఆ తర్వాత నొప్పితో విలవిలలాడుతూ అమాంతం కిందపడిపోయాడు. దాంతో ఫీజియో పరుగున వచ్చి చెక్ చేశాడు. అయినా ఇబ్బందిగా ఉండడంతో నిశాంక రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. అంతకుముందు 8 ఓవర్‌లోనే నిశాంక రెండు పరుగులు తీశాక ఇబ్బంది పడ్డాడు. అప్పుడు ఫిజియో వచ్చి చెక్ చేశాక ఇన్నింగ్స్ కంటిన్యూ చేశాడు.

**మూడో టీ20లో రిటైర్డ్ హర్ట్ అయిన నిశాంక**

అఫ్గనిస్థాన్ నిర్దేశించిన 209 పరుగుల ఛేదనలో నిశాంక 30 బంతుల్లోనే 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 60 పరుగులు చేశాడు. దాంతో, లంక అలవోకగా గెలుస్తుందని అనిపించింది. కానీ, అఫ్గన్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ లంకను ఒత్తిడిలోకి నెట్టారు. కుశాల్ మెండిస్ (65 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెలరేగినా లంక నిర్ణీత ఓవర్లలో 206 పరుగులకే పరిమితమైంది. దాంతో, వరుసగా టెస్టు, వన్డే సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన అఫ్గనిస్థాన్ ఓదార్పు విజయంతో లంక పర్యటనను ముగించింది. హాఫ్ సెంచరీతో అఫ్గన్ జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్(70)కు ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు దక్కింది.

# ఏమో సార్ నాకు తెలియదు!

## కెఎల్ ఫిట్నెస్‌పై టీమిండియా బ్యాటింగ్ కోచ్ కామెంట్స్




భారత క్రికెట్ జట్టు మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ ఆడతాడా..? లేదా..? హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఆడిన అతడు తొడ కండరాల గాయంతో వైజాగ్, రాజ్‌కోట్ టెస్టులకు దూరమయ్యాడు. తాజాగా రాంచీ టెస్టు వరకైనా అతడు పూర్తి ఫిట్నెస్ సాధిస్తాడని ఆశించినా రెండ్రోజుల క్రితమే బీసీసీఐ.. అతడు ఈ మ్యాచ్‌కు కూడా దూరమయ్యాడని చావు కబురు చల్లగా చెప్పింది. తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్.. కెఎల్ రాహుల్ ఫిట్నెస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు ఏ మేరకు ఫిట్‌గా ఉన్నాడో తనకు తెలియదని రాథోడ్ చెప్పుకొచ్చాడు. రాంచీ టెస్టుకు ముందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రాథోడ్ మాట్లాడుతూ ‘కెఎల్ రాహుల్ ఎంత మేరకు ఫిట్నెస్ సాధించాడో నాకైతే తెలియదు. మ్యాచ్ ఆడేంత ఫిట్నెస్ అతడికి ఉందా..? అంటే మాత్రం నేను లేదు అనే చెబుతాను. అతడి పరిస్థితిని బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షిస్తున్నది..’ అని చెప్పాడు. రాజ్‌కోట్ టెస్టుకు ముందు 90 శాతం ఫిట్‌గా ఉన్నాడని.. రాంచీ టెస్టులో ఆడతాడని వార్తలు వచ్చినా రాహుల్ మరోసారి గాయం కారణంగా నాలుగో టెస్టు నుంచి కూడా దూరమయ్యాడు.

**రాంచీ పిచ్‌పై..**

రాంచీ పిచ్‌లో పగుళ్లు ఉండటంతో ఈ మ్యాచ్‌లో స్పిన్నర్లు వికెట్ల పండుగ చేసుకుంటారని వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో రాథోడ్ స్పందించాడు. రాంచీ వికెట్‌ను ‘టిపికల్ ఇండియన్ వికెట్’ అని అన్నాడు. భారత్‌లో మ్యాచ్‌లు జరిగినప్పుడు పిచ్‌ల గురించి చర్చలు జరుగడమేనని అన్న రాథోడ్.. రాంచీ పిచ్‌పై పగుళ్లు కొత్తగా వచ్చినవి కాదని, ఇక్కడ మ్యాచ్ ఎప్పుడు జరిగినా అది అలాగే ఉంటుందని అన్నాడు. అది ఇక్కడి పిచ్‌లోని స్వభావమని చెప్పిన రాథోడ్.. రాంచీలో బంతి ఏ మేరకు టర్న్ అవుతుందనేది తనకూ క్లారిటీ లేదని, మ్యాచ్ జరుగుతున్న కొద్దీ అది తెలుస్తుందని వ్యాఖ్యానించాడు.

## అంపైరింగ్ చేతకాకుంటే వేరే పని చేసుకో..

### అంపైర్‌పై శ్రీలంక సారథి ఆగ్రహం




అంతర్జాతీయ మ్యాచ్‌లో మరీ ముఖ్యంగా అత్యంత ఉత్కంఠగా జరిగే టీ20 క్రికెట్‌లో అంపైర్లు అప్రమత్తంగా ఉండాలంటున్నాడు శ్రీలంక పొట్టి ఫార్మాట్ కెప్టెన్ వనిందు హసరంగ. అంపైర్లే తప్పులను గుర్తించకుంటే వాళ్లు ఆ పని మానేసి వేరే పని చూసుకోవడం బెటర్ అని అభిప్రాయపడ్డాడు. స్వదేశంలో అఫ్గానిస్తాన్‌తో దంబుల్లా వేదికగా ముగిసిన మూడో టీ20లో.. అఫ్గాన్ పేసర్ వేసిన బాల్ నోబాల్ (హైట్ నోబాల్)గా రివ్యూ తీసుకోవాలని బ్యాటర్ కోరినా అంపైర్ మాత్రం దానికి ఛాన్స్ ఇవ్వకపోగా ఆ బాల్‌ను లీగల్ బాల్ కిందే లెక్కగట్టాడు. దీంతో లంక మ్యాచ్ కోల్పోయింది. మ్యాచ్ అనంతరం హసరంగ.. అంపైర్‌పై అగ్గిమీద గుగ్గిల్లంలా మండిపోయాడు. వివరాల్లోకెళ్తే.. దంబుల్లా మ్యాచ్‌లో అఫ్గాన్ నిర్దేశించిన 210 పరుగుల లక్ష్య ఛేదనలో 19 ఓవర్లలో లంక 6 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. ఆఖరి ఓవర్లో ఆ జట్టు 19 పరుగులు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో కమిందు మెండిస్.. 1, 3 వ బంతిని బౌండరీకి తరలించాడు. వఫాదర్ మహ్మద్ వేసిన నాలుగో బంతి.. మెండిస్ నడుము కంటే ఎత్తులో వచ్చింది. అయితే అతడు దానిని రివ్యూ తీసుకుందామని కోరాడు. కానీ ఆన్ ఫీల్డ్ అంపైర్‌గా ఉన్న లిండన్ హన్నిబల్ అందుకు అంగీకరించలేదు. ఐసీసీ మారిన నిబంధనల ప్రకారం నోబాల్‌కు డీఆర్ఎస్ తీసుకునే అవకాశం లేదు. దీంతో మెండిస్ నిరాశగా బ్యాటింగ్ చేసేందుకు వెళ్లిపోయాడు. కానీ టీవీ రిప్లైలో మాత్రం ఆ బంతి క్లీయర్‌గా హైట్ నోబాల్ అని తేలింది.

మ్యాచ్ ముగిశాక హసరంగ.. అంపైర్‌తో ఇదే విషయంలో వాగ్వాదానికి దిగాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా హసరంగ మాట్లాడుతూ%'ా% ‘అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటివి జరుగడం దురదృష్టకరం. ఒకవేళ ఆ బంతి నడుముకు చాలా దగ్గరగా వచ్చిన మేం పెద్దగా అడగకపోయేవాళ్లం. కానీ రిప్లైలో ఆ బాల్ నడుము కంటే ఎత్తులో వెళ్తున్నట్టు క్లీయర్‌గా కనిపిస్తోంది. అంపైర్‌గా ఉండి ఇలాంటివి గమనించకపోతే ఆ వ్యక్తి ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అంపైరింగ్ చేసేందుకు అర్హుడు కాదు. ఈ పని వదిలేసి వేరే పని చూసుకోవడం బెటర్..’ అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలి మూడు బంతుల్లో రెండు ఫోర్లు కొట్టిన మెండిస్.. ఫుల్‌టాస్‌గా వచ్చిన నాలుగో బంతికి పరుగులేమీ తీయలేదు. ఐదో బంతికి పరుగు రాలేదు. ఆరో బంతికి మెండిస్ సిక్సర్ కొట్టినా లంక విజయానికి 3 పరుగుల దూరంలో ఆగిపోయింది.

# నవీన్ పోలిశెట్టికి లక్ష్మణుడి ఆఫర్ ?


దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకునే సూత్రం పాటిస్తారు టాలీవుడ్ యూత్ హీరోలు. కానీ నవీన్ పోలిశెట్టి దానికి భిన్నం. తొందరపడి సినిమాలు చేయకుండా కథ నచ్చి దర్శకుడు కన్విన్స్ చేస్తే తప్ప గ్రీన్ సిగ్నల్ ఇవ్వడు.ఆ కారణంగానే జాతిరత్నాలు బ్లాక్ బస్టర్ తర్వాత క్యూ కట్టిన ఎన్నో అవకాశాలను వదులుకున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో వయసులో పెద్దయిన అనుష్కతో నటించేందుకు ఎస్ చెప్పి రిస్క్ తీసుకుని గొప్ప ఫలితాన్ని అందుకున్నాడు. మరో సక్సెస్ జేబులో వేసుకున్నాడు. దీని తర్వాత ఎవరి కాంబో అనేది ఇప్పటిదాకా బయటికి రాలేదు. అంతకు ముందే సితార బ్యానర్ లో అనగనగా ఒక రాజుని ప్రకటించి కొంత భాగం షూటింగ్ చేశాక ఆపేశారు. దర్శకుడి మార్పనే ప్రచారం జరిగింది కానీ తర్వాత ఎలాంటి అప్డేట్ లేదు. దీని సంగతలా ఉంచితే బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారి భారీ బడ్జెట్ తో ప్లాన్ చేసుకున్న రామాయణం క్యాస్టింగ్ గురించి ఎన్ని లీకులు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. రాముడిగా ఒక్క రన్బీర్ కపూర్ మాత్రమే అఫీషియల్ గా కన్ఫర్మ్ కాగా సీతగా సాయిపల్లవి చేస్తుందో లేదా ఇంకా చెప్పలేదు. హనుమంతుడిగా సన్నీ డియోల్, విభీషణుడిగా విజయ్ సేతుపతిలు ఒప్పుకున్నారట. రావణుడిగా యష్ ఇంకా పచ్చజెండా ఊపలేదు. కీలకమైన లక్ష్మణుడి కోసం నవీన్ పోలిశెట్టిని సంప్రదించినట్టు ముంబై టాక్. దీనికో కారణం ఉంది. నితీశ్ తివారి తీసిన చిచోరేలో మనోడు మంచి పాత్ర చేశాడు. పేరు కూడా వచ్చింది. తర్వాత హిందీ ఛాన్సులు వచ్చినా టాలీవుడ్ లో కొనసాగాలనే ఉద్దేశంతో ఎస్ చెప్పలేదు.





# కల్కి మాట మారిస్తే చాలా ఇబ్బంది

ప్రభాస్, దర్శకుడు నాగ అశ్విన్ కలయికలో రూపొందుతున్న కల్కి 2898 ఏడి మే 9 విడుదలని టీమ్ ప్రమోట్ చేసుకుంటూ వస్తోంది. షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది కానీ చేతిలో ఎనభై రోజుల వ్యవధిలో వర్క్ మొత్తం ఫినిష్ చేయగలరా లేదానే దాని మీద ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు మొదలయ్యాయి. వైజయంతి మూవీస్ అదే డేట్ కి రావాలని సెంటిమెంట్ గా ఫీలవుతోంది. తమ బ్యానర్ లోని ఐకానిక్ మూవీస్ మహానటి, జగదేకవీరుడు అతిలోకసుందరి ఆ రోజు వచ్చే బ్లాక్ బస్టర్లయ్యాయి. పైగా ఇది ఆ సంస్థకు యాభై వార్షికోత్సవం. ఇలా అన్ని లెక్కేసుకునే మే 9 లాక్ చేసుకున్నారు. తీరా చూస్తే మళ్ళీ వాయిదా ఊహాగానాలు మొదలైపోవడంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఇది వస్తుందని తెలిసే మే 9 ఎవరూ షెడ్యూల్ చేసుకోలేదు. బాలీవుడ్ లోనూ రిస్క్ ఎందుకు లెమ్మని ఈ తేదీకి దూరంగా ఉన్నారు. సలార్ ని ఢీ కొని షారుఖ్ ఖాన్ అంతటివాడే దెబ్బ తిన్నాక ఎవరు మాత్రం ఎందుకు సాహసం చేస్తారు. కానీ ఇప్పుడు కల్కి కనక తప్పుకుంటే ఇతర ప్రొడ్యూసర్లు టెన్షన్ పడటం ఖాయం. ఎందుకంటే గతంలో సలార్ టైంలోనూ సెప్టెంబర్ నుంచి డిసెంబర్ కు మార్చినప్పుడు వేరే నిర్మాతలు బాగా నష్టపోయారు. ముఖ్యంగా మీడియం రేంజ్ సినిమాలు. ఇప్పుడు కల్కి అదే బాట పడితే మాత్రం మరోసారి తలనెప్పులు ఖాయం. టీమ్ మాత్రం అబ్బే అదేం లేదు మే 9 ఎలాంటి మార్పు లేదని అఫ్ ది రికార్డు చెబుతోంది. ఇతర దర్శకుల్లా ఏదైనా అడుగుదామంటే నాగ అశ్విన్ బయట అంత సులభంగా దొరకడం లేదు.



# భారతీయుడు 2 వెనుక మతలబేంటి

లోక నాయకుడు కమల్ హాసన్ ల్యాండ్ మార్క్ మూవీ భారతీయుడు సీక్వెల్ పాతికేళ్ల తర్వాత రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి.తాజాగా నైజాం హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్ టైన్మెంట్స్ తరపున సురేష్ బాబు, సునీల్ నారంగ్ లు సంయుక్తంగా కొన్నారన్న వార్త ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఎంత మొత్తానికి అనేది బయటికి చెప్పలేదు కానీ క్రేజీ ఆఫరే ఇచ్చారట. లైకా ప్రొడక్షన్ల సినిమాలు అధిక శాతం దిల్ రాజు కొనేవారు. పొన్నియిన్ సెల్వన్ కూడా ఆయనదే. దానికి భిన్నంగా ఈసారి చేతులు మారిపోతున్నాయి. ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు భారతీయుడు 2 అమ్మకాలు షురూ చేశారంటే విడుదల తేదీ గురించి ఒక అంచనాకు వచ్చారనే కదా అర్థం. చెన్నై టాక్ ప్రకారం దర్శకుడు శంకర్ రెండు మూడు ఆప్షన్లు పెట్టుకున్నారట. ముందు ఏప్రిల్ అనుకున్నారు కానీ చేతిలో ఉన్న అతి తక్కువ టైంలో ప్రమోషన్లకు సమయం చాలదనే ఉద్దేశంతో వద్దనుకున్నారట. ఒకవేళ కల్కి కనక మే 9 నుంచి తప్పుకుంటే ఆ డేట్ ని తీసుకునే ఆలోచనైతే సీరియస్ గానే జరుగుతోంది. పుష్ప 2 ది రూల్ ఆగస్ట్ 15 రావడం దాదాపు ఖరారే. సో గుడ్డిగా అది పోస్ట్ పోన్ అవుతుందనే నమ్మకం వృథా. సెప్టెంబర్ చివర్లో పవన్ కళ్యాణ్ ఓజి, అక్టోబర్ రెండో వారంలో జూనియర్ ఎన్టీఆర్ దేవర ఉన్నాయి కాబట్టి తెలుగు మార్కెట్ కోణంలో చూసుకుంటే వాటితో తలపడటం భారతీయుడు 2కి రిస్క్ అవుతుంది.



# కొత్త లుక్‌లో నేషనల్ క్రష్

తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్న కన్నడ సోయగం రష్మిక మందన్న కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వచ్చిన 'పుష్ప' చిత్రంలో శ్రీవల్లి పాత్రతో దేశవ్యాప్తంగా యువతరానికి చేరువకావడమే కాకుండా నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకుంది. ఇటీవల విడుదలైన 'యానిమల్' సినిమాలో గీతాంజలి పాత్రలో అద్భుత అభినయంతో మరింత పేరు సంపాదించుకుంది. నటన పరంగానే కాదు, ఫ్యాషన్ రంగంలో కూడా రష్మిక ముందుంటుంది. నిత్యం ట్రెండీ దుస్తుల్లో నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా రష్మిక కొత్త లుక్‌లో దర్శనమిచ్చింది. ఇటలీలోని మిలాన్ నగరంలో జరుగుతున్న ఫ్యాషన్ షోలో పాల్గొని సందడి చేసింది. ఫిబ్రవరి 20 నుంచి 26వరకు జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన మిలాన్ ఫ్యాషన్ వీక్ 2024 లో పాల్గొని ర్యాంప్‌పై వాక్ చేసింది. రష్మిక జపనీస్ ఫ్యాషన్ లేబుల్ అయిన ఒనిత్సుకా టైగర్ కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన బ్రాండ్ తరపున ఈ ఫ్యాషన్ షోలో పాల్గొంది. బ్లాక్ డ్రెస్, షార్ట్ హెయిర్ స్టైల్‌తో ర్యాంప్‌పై వాక్ చేసి సందడి చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com